## ఆళ్లగడ్డ డిఎస్పీ గా బాధ్యతలను చేపట్టిన రవికుమార్

- **చట్ట విరుద్ధ కార్య కలపాలి కఠిన చర్యలు**

**డీడీ9 వార్త ఆళ్లగడ్డ ప్రతినిధి**



ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ గా నూతన డిఎస్పీ రవి కుమార్ సోమవారం నాడు బాధ్యతలను చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,. చట్ట విరుద్ధ కార్య కాల్పులకుపాల్పడితే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఆయనను ఆళ్లగడ్డ సబ్ డివిజనల్ పరిధిలోని సి.ఐ.లు,ఏ.యస్.ఐ.లుపోలీస్ సిబ్బంది ఆళ్లగడ్డ నూతన డి,ఎస్పీ రవికుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆళ్లగడ్డ అమ్మ వారిశాలలో అమ్మ వారికిప్రత్యేక పూజలు చేసిన గంగుల ప్రభాకర రెడ్డి దంపతులు

**డీడీ9 వార్త ఆళ్లగడ్డ ప్రతినిధి**



ఆళ్లగడ్డ పట్టణము లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో వైయస్ ఆర్ సిపి కర్నూల్ పార్లమెంటు పరిశీలకులు , మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర రెడ్డి, ధర్మ పత్ని గంగుల ఇందిరమ్మ దంపతులుప్రత్యేక పూజలునిర్వహించారు. గంగుల ప్రభాకర రెడ్డి దంపతులుఆలయం చేరకోగానే ఆలయం వద్ద ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబుకమిటి సభ్యులు ఘన స్వాగతం పలికి పూజలుచేయించారు. అనంతరంగంగుల ప్రభాకర రెడ్డి, ఇందిరమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు కార్తీక్ శర్మ గంగుల ప్రభాకర రెడ్డి దంపతులతో గోత్ర నామాలతో అమ్మ వారికి కుంకుమార్చన చేయించారు.





## గోదావరి పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

**నిజామాబాద్, డీడీ9 వార్త**



గోదావరి పుష్కరాలకు సంబంధించి చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం, పాత ఘాట్ల మరమ్మతులు, రహదారుల అభివృద్ధి, తాగునీటి వసతి తదితర పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. అవసరమైన భూసేకరణను త్వరగా పూర్తి చేయడంతో పాటు, నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతులను వెంటనే పొందాలని స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలోని కందకుర్తి, యంచ తదితర గోదావరి పరీవాహక పుణ్యక్షేత్రాల్లో పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న కందకుర్తి వద్ద పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.









# కోట కందుకూరు లో వైసీపీ వీడి టీడీపీ లోకి చేరిన 30 కుటుంబాలు

- **ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరిక...**
- **ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ఆదరణ..**
- **భూమా అఖిలప్రియ నాయకత్వంపై నమ్మకంతో సొంత గూటికి చేరుతున్న కార్యకర్తలు....**

**డీడీ9 వార్త ఆళ్లగడ్డ ప్రతినిధి**

ఆళ్లగడ్డనియోజకవర్గంలోనికోటకందుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకత్వంపై నమ్మకంతో చాంద్ బాషా, మాభాష, ఆకుల హుస్సేన్, ఆకుల ఖాదర్, సున్నిసాగారి అల్లా బాకాష్, సున్నిసాగారి మక్బుల్‌తో పాటు మరో 30 కుటుంబాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీలోకి వచ్చిన వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో తిరిగి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. వీరంతా తమకు కొత్తవారు కాదని, గతంలో కొన్ని కారణాలతో దూరమైన వారు తిరిగి సొంత గూటికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు.పాత, కొత్త అనే తేడా లేదు.. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం! భూమా కుటుంబంపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని అఖిలప్రియ హామీ ఇచ్చారు. కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఎంతదూరమైనా వెళ్లి పోరాడతామని, ప్రతి ఒక్కరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. భూమా నాగిరెడ్డి గారి నుంచి నేర్చుకున్న ప్రజాసేవా స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.రెండు నెలల్లో కందుకూరు రోడ్ల రూపురేఖలు మారుస్తాం! కందుకూరు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రెండు నెలల్లో కందుకూరు రోడ్ల అభివృద్ధిలో స్పష్టమైన మార్పు తీసుకువచ్చేలా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.ఓట్ల కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే మా రాజకీయాలుఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అఖిలప్రియ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కార్యకర్తలకు అందిస్తున్న అండ చూసి వివిధ గ్రామాల నుంచి ప్రజలు, కార్యకర్తలు టీడీపీ వైపు వస్తున్నారని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమను నమ్మి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, కందుకూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ స్పష్టం చేశారు.





## ఎల్‌నినో ప్రభావంపై రైతులను అప్రమత్తం చేస్తున్నాం: కలెక్టర్ ఇలా త్రిపాఠీ

**నిజామాబాద్, డీడీ9 వార్త:**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పంటల ఎంపిక, సాగు విధానాల్లో మార్పులతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని, అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, నీటిపారుదల శాఖల సమన్వయంతో ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు నవీన్ తన అనుభవాలను పంచుకున్నారు. ఖరీఫ్‌లో వరికి బదులుగా కంది, పెసర, మినుము వంటి పప్పుదినుసులు సాగు చేసి మెరుగైన ఆదాయం పొందినట్లు వివరించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించిందన్నారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లోని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల మేరకు తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే పంటలను సాగు చేయాలని, నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పంటలు వేసి నష్టపోవద్దని రైతులకు సూచించారు. ఎల్‌నినోపై వచ్చే వదంతులను నమ్మకుండా వాస్తవ పరిస్థితులను గుర్తించి వ్యవహరించాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం సుమారు 15 లక్షల ఎకరాల మేర తగ్గిందని తెలిపారు. నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, విద్యుత్ సరఫరా, భూగర్భజలాల లభ్యతపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, బోధన్ ఆర్డీఓ విజయకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





## ఆర్మూర్‌కు రూ.3.25 కోట్లతో ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్ మంజూరు: ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

**నిజామాబాద్, డీడీ9 వార్త:**



ఆర్మూర్ పట్టణంలో ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిందని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా ప్రకటన విడుదల చేస్తూ, గెస్ట్‌హౌస్ మంజూరుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఆర్మూర్ పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించి వినతులు సమర్పించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని, ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సహకరించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి గెస్ట్‌హౌస్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆర్మూర్ పట్టణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గెస్ట్‌హౌస్ నిర్మాణం పూర్తయితే అధికారిక కార్యక్రమాలు, ప్రభుత్వ పనుల నిమిత్తం ఆర్మూర్‌కు వచ్చే వారికి వసతి సౌకర్యం కల్పించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెల్లడించారు. గెస్ట్‌హౌస్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

## మేడ్చల్ గడి మైసమ్మ ఆలయంలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు..

- **రెండో రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం**

**మేడ్చల్ డీడీ9 వార్త**



మేడ్చల్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ గడి మైసమ్మ తల్లి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు శ్రీ శ్రీ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.